ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 2 | సంచిక: 258 | పేజీలు: 4 | వెల: రూ.3/- | మంగళవారం 24 డిసెంబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

ఏడాదిన్నరలో పది లక్షల ఉద్యోగాలు

దేశ చరిత్రలో ఇదో అతిపెద్ద రికార్డు
దేశాభివృద్ధిలో యువతే కీలక పాత్ర
వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నియామక పత్రాలు
యువతను అభినందించిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 23 (ప్రభాత ఉదయం): తమ పాలనలో యువతకు పెద్ద మొత్తంలో ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. గత ఒకటిన్నర ఏళ్లలో 10 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చామన్నారు. దేశ చరిత్రలో ఇది పెద్ద రికార్డ్ అని పేర్కొన్నారు. ఉద్యోగాల భర్తీ పక్రియలో నిజాయతీ, పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. నేడు జరుగుతున్న రోజ్‌గార్ మేళాలోనూ 71,000 మందికి పైగా యువతకు అపాయింట్‌మెంట్ లెటర్లు ఇచ్చామని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా కొత్తగా నియామకమైన 71,000 మందికి పైగా యువతకు అపాయింట్‌మెంట్ లెటర్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ కొత్తగా నియమితులైన వారిని అభినందించారు. భారతదేశ యువతతో మాట్లాండేందుకు తాను కువైట్ నుంచి రాత్రి భారత్ వచ్చానని పేర్కొన్నారు. ఇక్కడికి వచ్చిన తర్వాత దేశంలోని యువతతో తన మొదటి కార్యక్రమం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన వారి కుటుంబాలకు హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. భారతదేశ యువత సామర్థ్యాన్ని, ప్రతిభను పూర్తిగా వినియోగించుకోవడమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని ప్రధాని ఉద్ఘాటించారు. దేశాభివృద్ధిలో యువత కీలకపాత్ర పోషిస్తారని.. వారిలోని సామర్థ్యాలను వినియోగించుకోవడం ద్వారా ప్రభుత్వం మరింత ముందుకువెళ్తుందని అన్నారు. ఇలా ఉద్యోగాలు పొందినవారంతా భక్తితో, నిజాయతీతో దేశం కోసం పని చేస్తున్నారని.. ఇలాగే ముందుకుసాగితే 2047 కల్లా వికసిత భారత్ లక్ష్యాన్ని చేరుకోగలమని ప్రధాని వ్యాఖ్యానించారు. దేశ అభివృద్ధి యువత పైనే ఆధారపడి ఉంటుందని.. అయితే గత ప్రభుత్వాలు వారికి సరైన ఉపాధి కల్పించకపోవడం వల్ల దేశం వెనకబడిపోయిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువతకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని.. అందుకనుగుణంగా మేక్‌ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం భారత్ అన్నిరంగాల్లో ముందుకువెళ్తుందని.. అంతరిక్షం, రక్షణ, మొబైల్ తయారీ, పునరుత్పాదక ఇంధనం, పర్యటక రంగాల్లో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఎదుగుతోందని పేర్కొన్నారు.

సీఎం రేవంత్‌తో భేటీ కానున్న సినీ ప్రముఖులు

తాజా పరిణామాల నేపథ్యంలో పలు అంశాలపై చర్చ
దిల్ రాజు అమెరికా నుంచి వచ్చాక భేటీ ఖరారు
నిర్మాత నాగవంశీ వెల్లడి

హైదరాబాద్, డిసెంబర్ 23 (ప్రభాత ఉదయం): సంధ్య థియేటర్ ఘటన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసే ఆలోచనలో తెలుగు సినీ ప్రముఖులు ఉన్నట్లు నిర్మాత నాగవంశీ తెలిపారు. రామ్‌చరణ్ 'గేమ్ ఛేంజర్' మూవీ ప్రచారంలో భాగంగా అమెరికాలో ఉన్న నిర్మాత, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు హైదరాబాద్‌కు తిరిగి వచ్చాక సీఎంను కలుస్తామని చెప్పారు. టికెట్ ధరల పెంపు, ప్రీమియర్ షోలపై చర్చిస్తామని నాగవంశీ తెలిపారు. బాలకృష్ణ కథానాయకుడిగా బాబీ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'డాకు మహారాజ్' సితార ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై నాగవంశీ ఈ మూవీని నిర్మిస్తున్నారు. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈక్రమంలో సోమవారం చిత్ర దర్శకుడు బాబీ, నిర్మాత నాగవంశీ విలేకరుల సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం తెలుగు చిత్ర పరిశ్రమలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో సీఎంను కలిసే యోచనలో ఉన్నట్లు తెలిపారు. సంధ్య థియేటర్ ఘటన తర్వాత ఈ మూవీ విషయంలో ఏమైనా జాగ్రత్తలు తీసుకుంటున్నారా? అని అడగ్గా.. 'ఆ నిమిషంలో జరిగే

..మిగతా 2లో

నో డిటెన్షన్ విధానం ఎత్తివేత

కేంద్రప్రభుత్వం కీలక నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 23 (ప్రభాత ఉదయం): నో డిటెన్షన్ విధానాన్ని ఎత్తివేస్తూ..పాఠశాల విద్యకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నో డిటెన్షన్ విధానాన్ని రద్దు చేసింది. దీంతో ఇకపై వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించని 5, 8 తరగతుల విద్యార్థులు మళ్లీ అదే తరగతిలో చదవాల్సిఉంటుంది. విద్యాహక్కు చట్టం- 2019కు చేసిన సవరణ ప్రకారం దేశ వ్యాప్తంగా 16 రాష్ట్రాలు అందులో తెలుగు రాష్ట్రాలు మినహా, రెండు కేంద్రపాలిత ప్రాంతాలు ఇప్పటికే ఈ రెండు తరగతులకు నో డిటెన్షన్ విధానాన్ని తొలగించాయని కేంద్రం పేర్కొంది. గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం.. పరీక్షల్లో విద్యార్థి

..మిగతా 2లో

అంగరంగ వైభవంగా పీవీ సింధు పెళ్లి

ఉదయపూర్ వేదికగా ఒక్కటైన జంట.. నేడు హైదరాబాద్‌లో వివాహ విందు

హైదరాబాద్, డిసెంబర్ 23 (ప్రభాత ఉదయం): భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. హైదరాబాద్‌కు చెందిన 29 ఏళ్ల వెంకట దత్త సాయితో సింధు వివాహం ఆదివారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. రాజస్థాన్ ఉదయ్‌పూర్ వేదికగా జరిగిన ఈ వివాహ వేడుకకు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు, పలువురు ప్రముఖులు హాజరై కొత్త జంటను ఆశీర్వదించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. ఇవి చూసిన అభిమానులు సింధు జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మంగళవారం హైదరాబాద్‌లో గ్రాండ్‌గా రిసెప్షన్

..మిగతా 2లో

పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు

రోజ్‌గార్ మేళాలో నియామకపత్రాలు
కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్, డిసెంబర్ 23 (ప్రభాత ఉదయం): అభ్యర్థుల ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలు కల్పిస్తున్నామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. చాంద్రాయణగుట్ట సీఆర్పీఎఫ్ గ్రూప్ సెంటర్‌లో రోజ్‌గార్ మేళా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కేంద్ర ఉద్యోగాలకు ఎంపికైన 526 మందికి ఆయన నియామక పత్రాలు అందజేశారు. దేశ వ్యాప్తంగా 71 వేల మందికి నేడు నియామక పత్రాలు అందజేస్తున్నట్లు చెప్పారు. పూర్తి పారదర్శక విధానంలో ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. దళారుల మాట విని మోసపోవద్దని ఉద్యోగార్థులకు సూచించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 10 రోజ్ గార్ మేళాలు పూర్తి అయ్యాయని, ఇది 11 వ మేళా అని ఆయన అన్నారు. ఈ రోజుతో కలుపుకొని సుమారుగా పది లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామన్నా. ప్రతి నెల ఉద్యోగ నియామకాలు జరగాలి, ఖాళీలు ఉండొద్దు అని ప్రధాని ఆదేశాలు ఇచ్చారన్నారు. అందుకే రెగ్యులర్ గా నియామకాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. గతంలో ఉద్యోగ నియామకాల్లో అవినీతి జరిగేది.. ఇప్పుడు పూర్తిగా పారదర్శకంగా నియామకాలు జరుగుతున్నాయని, నా మంత్రిత్వ శాఖలో మొత్తం రెగ్యులర్ కాంట్రాక్టు ఇతర కలిపి 8 లక్షల ఉద్యోగులు ఉంటారు? ఖాళీలను వెంటనే భర్తీ చేస్తున్నామన్నారు. కరోనాతో ఎన్నో దేశాలు ఆర్థికంగా అతలాకుతలం అయ్యాయని, మన దేశంలో తయారు అవుతున్న మొబైల్ ఫోన్‌లను అభివృద్ధి చెందిన దేశాలకు ఎగుమతి అవుతున్నాయని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

పీవీకి సీఎం రేవంత్ రెడ్డి నివాళి

హైదరాబాద్, డిసెంబర్ 23 (ప్రభాత ఉదయం): భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 20వ వర్ధంతి సందర్భంగా ఆయనకు పలువురు నేతలు ఘనంగా నివాళి అర్పించారు. సిఎం రేవంత్ తన నివాసంలో పివి చిత్రపటం వద్ద ఘనంగా నివాళి అర్పించారు. పివి ప్రధానిగా చేసిన సేవలను స్మరించుకున్నారు. దార్శనిక నేత పివి అని కొనియాడారు. తెలుగు ముద్దుబిడ్డ ప్రధానిగా దేశానికి దిశా నిర్దేశం చేశాడని కీర్తించారు.

ప్రముఖ సినీ దర్శకుడు శ్యామ్ బెనగల్ మృతి

శ్యామ్ బెనగల్‌గా ప్రసిద్ధి చెందిన హైదరాబాద్ వాసి



ముంబై, డిసెంబర్ 23 (ప్రభాత ఉదయం): భారతీయ సినీ పరిశ్రమ మరో దిగ్గజాన్ని కోల్పోయింది. తెలంగాణ ఆత్మని తెరపై ఆవిష్కరించిన అతికొద్ది గొప్ప డైరెక్టర్లలో ఒకరైన శ్యామ్ బెనెగల్ సోమవారం సాయంత్రం మృతి చెందారు. కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధు లతో బాధపడుతున్న ఆయన తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. అంకుర్, భూమిక, నిషాంత్, కలుగ్, మంతన్ సహా ఎన్నో సినిమాలను తెరకెక్కించారు. 1934లో డిసెం బర్ 14న హైదరాబాదు తిరుమ లగిరిలో జన్మించిన ఆయనను పద్మశ్రీ, పద్మభూషణ్, దాదా సాహెబ్ ఫాల్కే

..మిగతా 2లో

అల్లు అర్జున్‌కు పోలీసుల నోటీసులు

నేడు స్టేషన్ విచారణకు హాజరు కావాలని ఆదేశం



హైదరాబాద్, డిసెంబర్ 23 (ప్రభాత ఉదయం): సినీనటుడు అల్లు అర్జున్‌కు చిక్కడపల్లి పోలీసులు నోటీసులు జారీ చేశారు. మంగళవారం ఉదయం 11 గంటలకు విచారణకు రావాలని నోటీసులో పేర్కొన్నారు. డిసెంబరు 4న సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటనపై ప్రశ్నించనున్నారు. 'పుష్ప 2' ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద విషాదం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీనికి సంబంధించి 18 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందులో అల్లు అర్జున్ 11వ నిందితుడిగా ఉన్నారు. డిసెంబరు 13న ఆయన్ను అరెస్టు చేసిన పోలీసులు కోర్టులో ప్రవేశపెట్టగా.. న్యాయస్థానం రిమాండ్ విధించింది. అనంతరం రూ.50 వేల వ్యక్తిగత పూచీకత్తుతో నాలుగు వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఈ క్రమంలో అల్లు అర్జున్‌కు మరోసారి నోటీసులు జారీ చేసిన పోలీసులు.. తొక్కిసలాట ఘటనపై మరింత లోతుగా విచారించే అవకాశముంది.

కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే

ఏసుక్రీస్తు దీవెనలతో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం: ఎమ్మెల్యే జిఎంఆర్

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

కొత్తకోట, డిసెంబర్ 23(ప్రభాత ఉదయం)ఏసుక్రీస్తు దీవెనలతో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తుందని దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు జిఎంఆర్ అన్నారు. సోమవారం కొత్తకోట మున్సిపల్ కేంద్రంలోని యం.బి చర్చిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ పండుగ వేడుకలను దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రపంచంలోనే ప్రజలందరూ జరుపుకునే పండుగ ఒకే ఒక క్రిస్మస్ పండుగ అని,ఏసుక్రీస్తు చెప్పినట్లు ప్రేమ,ఆప్యాయత, పంచుతూ మనమంతా సుఖసంతోషాలతో ఈ పండుగ జరుపు కోవాలన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవులకు ప్రేమ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, సి.డి.సి. చైర్మన్ గొల్ల బాబు, పాస్టర్లు.మేన్నో సైమాన్,ఇమ్మానియేల్, చైర్మన్. కృష్ణయ్య, బోయేజ్,కృష్ణారెడ్డి, బీచుపల్లి,మేస్త్రి శ్రీను, డాక్టర్ పి. జె బాబు,ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, మిషేక్, భాస్కర్, సుజ్ఞానం,జే.కే రాజు,సుభాష్, క్రాంతి కుమార్, కృష్ణయ్య, జాన్ ,తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట మున్సిపాలిటీ లో మంజూరైన కేంద్ర ప్రభుత్వం నిధుల పనులు ప్రారంభించండి: బిజెపి కౌన్సిలర్ కొమ్ము భరత్ భూషణ్

కలెక్టర్ కు కొత్తకోట సమస్యలపై వినతిపత్రం అందజేస్తున్న కొత్తకోట మున్సిపల్ బిజెపి కౌన్సిలర్ కొమ్ము భరత్ భూషణ్

కొత్తకోట, డిసెంబర్ 23(ప్రభావత ఉదయం) కొత్తకోట మున్సిపాలిటీ లోని పలు సమస్యలపై జిల్లా కలెక్టర్‌కి కొత్తకోట మున్సిపాలిటీ బిజెపి కౌన్సిలర్ కొమ్ము భరత్ భూషణ్ వినతి పత్రం అందజేశారు. 2023 మే 31వ తేదీన అమృత్ పథకం కింద పట్టణ మంచినీటి అవసరాల కొరకు కేంద్ర ప్రభుత్వం 14 కోట్ల 95 లక్షల నిధులు విడుదల చేయడం జరిగిందని ఆ పనులను తక్షణమే ప్రారంభించాలని కౌన్సిలర్ భరత్ భూషణ్ కోరారు. దాదాపు 9 నెలల క్రితం టి. యు. ఎఫ్. ఐ. డి. సి. క్రింద టెండర్ల ప్రక్రియ పూర్తయినప్పటికీ పనులు ప్రారంభించకుండా కాలయాపన చేస్తున్నారని కలెక్టర్ కు వివరించారు. 1,6,7,11 వ వార్డులలోని పనులను తక్షణమే చేపట్టే విధంగా సంబంధిత కాంట్రాక్టర్లకు ఆదేశాలు ఇవ్వాల్సిందిగా కోరారు. టి. యు. ఎఫ్. ఐ. డి. సి క్రింద ప్రారంభించిన పనులు ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ సందర్భంగా అసంపూర్తిగా పనులు నిలిచి పోయాయన్నారు. అసంపూర్తిగా నిలిచిపోయిన పనులను తక్షణమే చేపట్టే విధంగా సంబంధిత కాంట్రాక్టర్లకు ఆదేశాలు ఇవ్వాల్సిందిగా కోరారు. మార్కెట్ యార్డ్, స్మశానవాటికలు, రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని కలెక్టర్ ను కోరారు.

నేడు రాజేంద్రనగర్, హిమాయత్ సాగర్, కిస్మత్ పూర్, షాపూర్‌లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాజేంద్రనగర్/బండ్లగూడ/షాపూర్, డిసెంబర్ 23(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్, హిమాయత్ సాగర్, కిస్మత్ పూర్, షాపూర్ విద్యుత్ సెక్షన్ల పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం మంగళవారం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ఆయా సెక్షన్ల అసిస్టెంట్ ఇంజనీర్లు తెలిపారు. రాజేంద్రనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని ఉప్పర్ పల్లి విద్యుత్ ఫీడర్ పరిధిలో మంగళవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వెంకటేశ్వర కాలనీ, ప్రకాష్ నగర్, హైదర్గూడ, ఎర్రబోడ పరిసర ప్రాంతాలు, మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నారమ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో నారం, రాజేంద్రనగర్, మాణిక్యమ్మ కాలనీ, గాంధీనగర్ పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని శిక్షణ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం దుర్గాప్రసాద్ తెలిపారు.

కిస్మత్‌పూర్‌లో...

కిస్మత్పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో మంగళవారం ఉదయం 11 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎల్వీ ప్రసాద్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన కేటీటీ కాలనీ, శ్రీ బాలాజీ ఎంక్లేవ్, రాజా క్షేత్ర, దర్గా కలుస్తాన్, గిరిదారి విష్ట, ఎల్వీ ప్రసాద్ ఇనిస్టిట్యూట్, కీర్తి విల్లాస్, నమః, మ్యాప్ హర్ కన్స్ట్రక్షన్, 80 %ఉ% 60 యార్డ్స్ ప్రాంతాల, కె.వి డిఫెన్స్ కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన ఆర్ వి నిర్మాన్, ట్రంప్ విల్లా, సాయిబాబా కాలనీ, డిఫెన్స్ కాలనీ, రాంకీ విల్లా, ఖాదర్ ఎన్నారై, ప్రాంతాలలో వివిధ మరమ్మత్తుల నిర్వహణ నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కిస్మత్పూర్ విద్యుత్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఏ మల్లేష్ రాజ్ తెలిపారు.

హిమాయత్ సాగర్‌లో...

హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని పెద్ద మంగళారం విద్యుత్ ఫీడర్, మాధవి నగర్ విద్యుత్ ఫీడర్, సాయిరాం నగర్ విద్యుత్ ఫీడర్, మిలిటరీ విద్యుత్ ఫీడర్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం మంగళవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ బి అమర్ సింగ్ తెలిపారు. ఈ విద్యుత్ ఫీడర్ లో గల ప్రాంతాలైన హీరా కాలనీ, సన్ సిటీ ప్రధాన రహదారి, సి వై ఆర్ కన్వెన్షన్, భాగ్యనగర్ ఓల్డ్ కాలనీ, కపిల్ నగర్, పి అండ్ టి కాలనీ, ఏ బి సి డి, స్పెషల్ బ్లాక్, విశ్వాస నగర్, మ్యాపులో టౌన్-1, కీర్తి రిచ్మండ్ విల్లా స్, మధు పార్క్ రిడ్జ్ అపార్ట్మెంట్,ప్రాంతాలలో విద్యుత్ తీగల కు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించటానికి విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

షాపూర్‌లో...

షాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని ప్రవచనం విద్యుత్ ఫీడర్, స్వామీజీ కుటీరం విద్యుత్ ఫీడర్ పరిధిలో మంగళవారం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, పార్కింగ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వివిధ మరమ్మత్తుల నిర్వహణ నిమిత్తం సమతా మూర్తి విగ్రహం ప్రాంతం, స్వర్ణ భారతి ట్రస్ట్, జిమ్స్ హాస్పిటల్, ముచ్చింతల్ గ్రామం, మేకల బండ తాండ, మదనపల్లి పాత తాండ, జేబీఎం గార్డెన్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని శంషాబాద్ విద్యుత్ సబ్ డివిజన్ ఏడిఈ రమేష్ తెలిపారు. విద్యుత్తు వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

సీఎం రేవంత్‌తో భేటీ కానున్న సినీ ప్రముఖులు

మొదటి పేజీ తరువాయి...

దాన్ని ఎవరూ ఆపలేరు. ఈసారి నుంచి ఇంకాస్త జాగ్రత్తలు తీసుకుంటాం. ఒక సినిమా ఎన్నో థియేటర్‌లలో రిలీజ్ అవుతుంది. ప్రతిచోటా మేం ఫాలోఅప్ చేయలేం కదా.. ఒక వేళ అలా ఫాలోఅప్ చేస్తామని చెప్పినా అది నమ్మశక్యంగా ఉంటుందా? మా పరిధిలో ఉన్నంతవరకూ తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలు తీసుకుంటాం. ఇటీవల జరిగిన ఘటనలు మరోసారి జరగకుండా చూసుకోవడానికి ప్రయత్నిస్తాం' అని సమాధానమిచ్చారు. అలాగే, ఇండస్ట్రీ ఆంధ్రప్రదేశ్‌కు షిఫ్ట్ అవుతుందని టాక్ వినిపిస్తోంది కదా? దానిపై విరీ సమాధానం ఏంటి అని అడగ్గా, 'నేను చాలా డబ్బులు పెట్టి హైదరాబాద్‌లో ఇల్లు కట్టుకున్నా. మరో ప్రాంతానికి ఎందుకు వెళ్తాను. ఇండస్ట్రీక్రి ఏపీ ప్రభుత్వం నుంచి ఎప్పుడూ సపోర్ట్ ఉంటుందని పవన్ కల్యాణ్ అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి చెబుతూనే ఉన్నారు. అప్పటినుంచి రిలీజ్ అయిన సినిమాలకు కూడా సపోర్ట్ ఇస్తూనే ఉన్నారు' అని అన్నారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన.. దాని తదనంతర పరిణామాలు ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో హాట్‌టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో కొత్త సినిమాలకు టికెట్ రేట్లు పెంచేది లేదని, బెనిఫిట్ షోలకూ అనుమతి ఇవ్వమని తెలంగాణ సర్కారు ప్రకటించడంతో చిత్ర పరిశ్రమ వర్గాలు ఒక్కసారిగా షాకయ్యాయి. మరో 20 రోజుల్లో సంక్రాంతి సందర్భంగా వరుస సినిమాలు బాక్సాఫీస్‌కు క్యూ కడుతున్నాయి. ఇందులో భారీ బడ్జెట్, అగ్ర కథానాయకుల సినిమాలు ఉండటంతో వాటి వసూళ్లపై తీవ్ర ప్రభావం పడనుంది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్‌రాజు నిర్మించిన 'గేమ్ ఛేంజర్', 'సంక్రాంతికి వస్తున్నాం'లతో పాటు, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నాగవంశీ నిర్మిస్తున్న 'డాకు మహారాజ్' కూడా సంక్రాంతికే విడుదల కానుంది. 'పుష్ప2'కు ఇచ్చినట్లే వీటికి కూడా ప్రీమియర్ షోలు, టికెట్‌రేట్ల పెంపు ఉంటుందని అంతా అనుకున్నారు. కానీ, సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన మొత్తం పరిస్థితులనే మార్చేసింది. సినిమాలకు సంక్రాంతి సీజన్ ఎంతో కీలకం. అగ్ర కథానాయకుడి నుంచి, చిన్న హీరో వరకూ కుదిరితే తమ మూవీని ముగ్గుల పండగకు తీసుకొద్దామని అనుకుంటారు. తెలంగాణ సర్కారు తీసుకున్న నిర్ణయం నేపథ్యంలో సీఎం రేవంత్‌నే నేరుగా కలిసి, చిత్ర పరిశ్రమకు కలిగే నష్టాన్ని వివరించనున్నట్లు తెలుస్తోంది. సంక్రాంతి సినిమాల టికెట్ రేట్లు, ఇతర మినహాయింపుల విషయంలో చర్చించనున్నారు. ఇటీవలే నిర్మాత దిల్‌రాజుకు తెలంగాణ ప్రభుత్వం కీలక పదవిని ఇచ్చింది. ఆయన్ను తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎఫ్‌డీసీ) ఛైర్మన్‌గా నియమించింది. ప్రస్తుతం అమెరికాలో ఉన్న ఆయన వస్తే కానీ, తదుపరి కార్యాచరణ ఏంటన్నది తెలియదు.

నో డిటెన్షన్ విధానం ఎత్తివేత

మొదటి పేజీ తరువాయి...

పైతరగతులకు ప్రమోట్ కావడంలో విఫలమైతే.. మళ్లీ పరీక్ష రాసేందుకు కొంత సమయం ఇస్తారు. ఫలితాల ప్రకటన తేదీకి రెండు నెలల్లోపే మళ్లీ పరీక్ష నిర్వహిస్తారు. ఒకవేళ రీ-ఎగ్జామ్‌లోనూ ఫెయిల్ అయితే.. సదరు విద్యార్థులు మళ్లీ ఆయా తరగతుల్లోనే చదవాల్సి ఉంటుంది. ప్రాథమికోన్నత విద్య పూర్తయినంత వరకు ఏ విద్యార్థినీ బహిష్కరించరాదని కేంద్రం స్పష్టం చేసింది. ఈ నోటిఫికేషన్ కేంద్ర ప్రభుత్వ పరిధిలోని దాదాపు 3వేల కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ, సైనిక్ పాఠశాలలకు వర్తిస్తుందని కేంద్ర విద్యాశాఖ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. పాఠశాల విద్య రాష్ట్ర జాబితాలోని అంశం గనక ఈ విషయంలో ఆయా రాష్ట్రాలు నిర్ణయం తీసుకోవచ్చు. ఇప్పటికే 16 రాష్ట్రాలు దిల్లీ సహా రెండు కేంద్రపాలిత ప్రాంతాలు ఈ రెండు తరగతుల విద్యార్థులకు నో డిటెన్షన్ పాలసీని రద్దు చేశాయని సదరు అధికారి పేర్కొన్నారు. హరియాణా, పుదుచ్చేరి ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని.. మిగతా రాష్ట్రాలు మాత్రం ఈ విధానాన్నే కొనసాగించాలని నిర్ణయించుకున్నట్లు అధికారి తెలిపారు. నూతన విద్యా విధానంలో భాగంగా కేంద్రం డిటెన్షన్ విధానం పై గతంలో రాష్ట్రాల నుంచి అభిప్రాయాలను కోరింది. ఇక మన తెలుగు రాష్ట్రాల విషయానికొస్తే.. ఇక్కడ 'నో డిటెన్షన్ విధానం' కొనసాగుతున్న విషయం తెలిసిందే.

అల్లు అర్జున్ ఇంటి దాడిలో కేసులో నిందితులకు బెయిల్ మంజూరు

హైదరాబాద్, డిసెంబర్ 23 (ప్రభాత ఉదయం): స్టార్ హీరో అల్లు అర్జున్ ఇంటిపై దాడి కేసులో నిందితులకు కోర్టు బెయిల్ విధించింది. శాసనసభలో సీఎం రేవంత్‌రెడ్డి అల్లు అర్జున్‌పై విమర్శలు చేయడం, తన వ్యక్తిత్వంపై దుష్ప్రచారం జరుగుతున్నదని అల్లు అర్జున్ ఆవేదన వ్యక్తం చేసిన నేపథ్యంలో ఆదివారం మరోసారి ఉద్రిక్తత పరిస్థితి తలెత్తిన విషయం తెలిసిందే. జూబ్లీహిల్స్‌లోని అల్లు అర్జున్ ఇంటిపై 10 మంది యువకులు దాడి చేశారు. గేట్లను తోసుకుంటూ ఇంట్లోకి వెళ్లేందుకు యత్నించారు. అడ్డుకున్న సిబ్బందిని చితకబాదారు. ఆవరణలోని పూలకుండీలను ధ్వంసం చేశారు. అల్లు అర్జున్ ఖబర్దార్ అంటూ నినాదాలు చేశారు. అల్లు అర్జున్ సిబ్బంది ఇచ్చిన సమాచారంతో పోలీసులు అక్కడికి వచ్చి యువకులను అరెస్ట్ చేశారు. అల్లు అరవింద్ మేనేజర్ కాంతారావు ఫిర్యాదు మేరకు కేసు బీఎన్ఎస్ 331(5), 190, 191(2), 324(2), 292, 126(2), 131 సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి అరెస్టు చేశారు. ఓయూ జేఏసీ నేతలుగా చెప్పుకున్న వారిని చౌటుప్పల్‌కు చెందిన నాగరాజ్, యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన నగేశ్, కొడంగల్ నియోజకవర్గానికి చెందిన రెడ్డి శ్రీనివాస్, మోహన్, చర్లపల్లికి చెందిన ప్రేమ్‌కుమార్, షాద్‌నగర్‌కు చెందిన ప్రకాశ్‌గా గుర్తించారు. కాగా, సోమవారం ఉదయం జూబ్లీహిల్స్ పోలీసులు నిందులను వనస్థలిపురంలోని జడ్జి నివాసంలో హాజరుపరిచారు. దీంతో వారికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేశారు. రూ.10 వేల చొప్పున ఒక్కొక్కరు రెండు పూచీకత్తులు సమర్పించాలని ఆదేశించారు. దాడికి పాల్పడిన వారు ఓయూ జేఏసీ పేరుతో ప్లకార్డులు ప్రదర్శించారు. కానీ వాళ్లు ఓయూ జేఏసీ నేతలు కాదని పోలీసులు స్పష్టంచేశారు. దాడిలో కీలకపాత్ర పోషించిన రెడ్డి శ్రీనివాస్ కొడంగల్ నియోజకవర్గానికి చెందిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గుర్తించారు. 2019లో కాంగ్రెస్ నుంచి జడ్పీటీసీగా కూడా పోటీ చేశాడని, అతడు సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డికి అత్యంత సన్నిహితంగా వ్యవహరిస్తుంటాడని తెలుస్తున్నది. మిగిలిన యువకులు కూడా కాంగ్రెస్‌లో క్రియాశీలకంగా పని చేస్తున్నారని సమాచారం. మరోవైపు దాడిలో పాల్గొన్న రెడ్డి శ్రీనివాస్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. మళ్లీ 1500మందితో వచ్చి దాడి చేస్తామని ఆ వీడియోలో హెచ్చరించాడు.

అంగరంగ వైభవంగా పీవీ సింధు పెళ్లి

మొదటి పేజీ తరువాయి...

ఏర్పాటు చేశారు.కాగా, సింధు పెళ్లి చేసుకున్న వెంకట దత్త సాయి.. పోసిడెక్స్ టెక్నాలజీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఈ విషయాన్ని ఆమె తండ్రి పీవీ రమణ స్వయంగా వెల్లడిరచిన విషయం తెలిసిందే. ఇక ఈనెల 14న వీరిద్దరి ఎంగేజ్మెంట్ కూడా ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పీవీ సింధు, వెంకట దత్తసాయి రింగ్స్ మార్చుకున్నారు. ఎంగేజ్‌మెంట్ ఫొటోను సింధు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అభిమానులతో షేర్ చేస్తూ? 'ఒకరి ప్రేమనకు దక్కిన సమయంలో.. తిరిగి మనం ప్రేమించాలి' అని క్యాప్షన్ ఇచ్చింది. ఆదివారం రాత్రి 11.20 గంటలకు రాజస్థాన్‌లోని ఉదయ్ సాగర్ లేక్‌లోని సుందరమైన రాఫెల్స్ హెూటల్‌లో మూడుముళ్ల బంధంతో ఈ జంట ఒక్కటయ్యారు. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు, పలువురు ప్రముఖుల నడుమ వీరి పెళ్లి వేడుక జరిగింది. ఈ పెళ్ళికి కేంద్రసాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ హాజరయ్యారు. ఆయన నూతన వధూవరులను నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని దీవించారు. అందుకు సంబంధించిన ఫొటోను సోషల్ విరీడియాలో పంచుకున్నారు.

విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు కోసం ఆలోచనలు చేయాలి

ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ సుధీర్ సంద్ర ట్రపస, ఆద్య అకాడమీ ఆధ్వర్యంలో పదవతరగతి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 23 (ప్రభాత ఉదయం) చెడు వ్యసనాల వైపు పరుగులు తీయకుండా ఉజ్వల భవిష్యత్తు కోసం ఆలోచనలను సాగించాలని ప్రముఖ సైకాలజిస్టు, మోటివేషనల్ స్పీకర్ సుధీర్ సంద్ర విద్యార్థులను కోరారు. తెలంగాణ గుర్తింపు పొందిన అపర్డబుల్ స్కూల్స్ అసోసియేషన్ (ట్రపసా) గ్రేటర్ కుత్బుల్లాపూర్, చింతల్‌లోని శ్రీ ఆద్య అకాడమీల సంయుక్తంగా పదవ తరగతి విద్యార్థులకు మోటివేషనల్ శిక్షణను ఏర్పాటు చేశారు. సోమవారం గాజులరామారంలోని ఎస్‌జి కన్‌వెన్‌షన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సుధీర్ సంద్రతో పాటు సూరారంకాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి, జీడిమెట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేష్, మండల విద్యాధికారి జెమిని కుమారి లు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థుల పలు అంశాలపై అవగాహన కల్పించారు. 55 పాఠశాలలకు చెందిన సుమారు 2200 మంది పదవతరగతి విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సుధీర్ సంద్ర మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవితంలో తల్లిదండ్రులు, గురువులు, సైనికులు, రైతులను మాత్రమే నిజమై హీరోలుగా గుర్తించి గౌరవించాలన్నారు. సినిమాలలో నటించే హీరోలను తమ జీవితాలకు ఆదర్శంగా తీసుకోవద్దని సూచించారు. చెడువ్యసనాలకు లోనుకాకుండా ముందుకు వెళ్ళినప్పుడే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటామని తెలిపారు. పదవతరగతి, ఇంటర్మీడియెట్ కలిపి మూడు సంవత్సరాలు కష్టపడి చదువుతూ భవిష్యత్తుకు ప్రణాళికలను సిద్ధం చేసుకుంటే ఇక జీవితంలో మిమ్మల్ని ఎవరూ ఆపలేరన్నారు. జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ మత్తుపానీయాలు, డ్రగ్స్ మహమ్మారిలకు విద్యార్థులు దూరంగా ఉండాలని కోరారు. తరగతిలో ఉత్తమ విద్యార్థి అంటే అందరికి కంటే ఎక్కువ మార్కులు తెచ్చుకోవడమే కాదనీ, అన్ని కోణాల్లో విశ్లేషించుకునే శక్తిని పెంపొందించుకున్నవారే ఉత్తములని తెలిపారు. లక్ష్యాన్ని నిర్ధారించుకొని దానిని సాధించుకునేందుకు ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. మండల విద్యాధికారి జెమిని కుమారి మాట్లాడుతూ పదవతరగతి విద్యార్థులకు మోటివేషన్ తరగతులు నిర్వహించడం హర్షనీయమని నిర్వహకులను అభినందించారు. కుత్బుల్లాపూర్‌లో ఉత్తమ ఫలితాలను సాధించి మేడ్చల్ జిల్లాలోనే ఆదర్శవంతంగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మ మెడ్చల్ జిల్లా అధ్యక్షుడు రామేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాక్షులు బిర్రు ఆంజనేయులు, శ్రీ ఆద్య అకాడమీ కరస్పాండెంట్ విశ్వనాథ్ చారి, ట్రపస చైర్మన్ కోల వెంకటేశ్, అధ్యక్షులు వినోద్ జాదవ్, ప్రధానకార్యదర్శి దయాకర్, కోశాధికారి శ్రీశైలం, కార్యనిర్వాహక కార్యదర్శి మధుకుమార్ లతో పాటు కరస్పాండెంట్‌లు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలలో డాక్టర్ విక్రమసింహారెడ్డి, డాక్టర్ సుహాసిని రెడ్డి దంపతులు

ముగిసిన శ్రీ సంతాన వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23(ప్రభాత ఉదయం) గద్వాల పట్టణంలోని శ్రీ సంతాన వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు సోమవారం ముగిశాయి. ఉదయం స్వామి వారికి సుప్రభాత సేవ, పారువేట తీర్థావళి,నాగవల్లి, పూర్ణ హుతి, దేవతా విసర్జన, తీర్థప్రసాద వినియోగం, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు సంవృత్ భరద్వాజ్,రాఘవా చారి, పవన్ కుమార్ ఆధ్వర్యం లో భక్తులచే సామూహిక సత్యనారాయణ వ్రతం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు సంయుక్తమ్మ, డాక్టర్ విక్రసింహారెడ్డి, డాక్టర్ సుహాసినిరెడ్డి లు మాట్లాడుతూ... ఆలయ బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగిశాయని, భక్తులు, పట్టణ ప్రజలు సహకరించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

ప్రముఖ సినీ దర్శకుడు శ్యామ్ బెనగల్ మృతి

మొదటి పేజీ తరువాయి...

సహా పలు అవార్డులు వరించాయి. శ్యామ్ బెనెగల్‌గా ప్రఖ్యాతిగాంచిన బెనగళ్ల శ్యామ్ సుందరరావు హైదరా బాద్‌లోని తిరుమలగిరిలో 1934 డిసెంబర్ 14న జన్మించారు. ఉస్మానియా యూనివర్శిటీ నుంచి ఎం.ఎ. ఎకనామిక్స్‌లో పట్టా పొందారు. 1959లో ముంబయి కేంద్రంగా ఉన్న ఓ యాడ్ ఏజెన్సీలో కాపీరైటర్‌గా పనిచేశారు. మరో సంస్థలో క్రియేటివ్ హెడ్‌గా కొనసాగారు. 1962లో తొలి గుజరాతీ డాక్యుమెంటరీ రూపొందించారు. దశాబ్దం తర్వాత ఫీచర్ ఫిల్మ్‌ను ఆయన తెరకెక్కించారు. అనంత్ నాగ్, షాబానా అజ్మీ ప్రధాన పాత్రలో రూపొందిన ఆ చిత్రమే 'అంకుర్'. సెకండ్ బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ కేటగిరీలో జాతీయ అవార్డు అందుకుంది. 'నిషాంత్', 'మంథన్', 'భూమిక', 'సమర్', 'హరి- భరీ', 'మండి'.. ఇలా బెనెగల్ దర్శ కత్వం వహించిన దాదాపు అన్ని సినిమాలు అవార్డు దక్కించు కోవడం విశేషం. ఆయన డైరెక్షన్‌లో వచ్చిన చివరి చిత్రం 'ముజిబ్: ది మేకింగ్ ఆఫ్ ఏ నేషన్' గతేడాది విడుదలైంది. పలు లఘు చిత్రాలు, ధారా వాహికలకూ బెనెగల్ దర్శకత్వం వహించి తనదైన ముద్ర వేశారు. పద్మశ్రీ, పద్మభూషణ్, దాదాసాహెబ్ ఫాల్కే, ఏఎన్ఆర్ వంటి అనేక జాతీయ అవార్డులు అందుకున్నారు. ఈ లెజెండరీ దర్శకుడి మరణం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తూ పలువురు ప్రముఖులు, అభిమానులు సంతాపాలు తెలిపారు. బెనగల్ మృతికి ప్రధాని మోడీ సహా ప్రముఖులు సంతాపం తెలిపారు.

ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి: డాక్టర్ ప్రేమ్ కుమార్

మంత్రి దామోదర్ రాజనర్సింహకు వినతిపత్రం అందజేస్తున్న సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23 (ప్రభాత ఉదయం) ప్రభుత్వ ఆసుపత్రిలలో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహను సామాజిక విప్లవ కారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ కోరారు. సోమవారం హైదరబాద్ లో ఆరోగ్య శాఖ మంత్రి కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రులలో పని చేస్తున్న ల్యాబ్ టెక్నిషియన్లు, నర్సులు ఎన్నో ఏళ్ళు గా వెట్టి చాకిరీ చేస్తూ జీవనం గడుపుతున్నారని, సమాన పని కి సమాన వేతనం చెల్లించాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి నీ కలిసి విన్నపించినట్లు తెలియజేశారు. వైద్య ఆరోగ్య శాఖలో వారి సేవలు ఎంతో అమూల్యమైనవి అని, కరోనా సమయంలో వారి జీవితాలు ఫణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్నారని, ల్యాబ్ టెక్నీషియన్,నర్సింగ్ నియామకాల్లో 50 % మార్కులు వెయిటేజ్ ఇవ్వాలని, ఎక్స గ్రేసీయా, ఆరోగ్యభీమా వర్తింపజేయాలని, ఎటువంటి రాత పరీక్ష లేకుండా వారిని రెగ్యులర్ చెయ్యాలని, జనాభా ప్రాతపదికన సబ్ సెంటరు ఏర్పాటు చేయాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పబ్బతి శ్రీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ జూనియర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

శంషాబాద్ ,డిసెంబర్ 23 (ప్రభాత ఉదయం) శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని తోడుపల్లిలో తెలంగాణ జూనియర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్

ప్రపంచంలోని ప్రజలందరికీ యేసయ్య దేవుడు

రాజేంద్ర నగర్ మన్నా ఫుల్ గాస్పెల్ చర్చ్ లో బైబిల్ సందేశాలను వివరిస్తున్న బ్రదర్ రమేష్

క్రిస్మస్ ఈవ్ కార్యక్రమంలో పాల్గొన్న మన్నా ఫుల్ గాస్పెల్ చర్చ్ పాస్టర్ రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్

ప్రత్యేక గీతాన్ని ఆలపిస్తున్న సిస్టర్ భావన

నాట్యం చేస్తున్న చిన్నారులు

విశ్వాసులు

వాయిద్యాలు వాయిస్తున్న యువత

బోజనాలు

నృత్యం చేస్తున్న చిన్నారులు

నాటిక ప్రదర్శన

రాజేంద్రనగర్ మన్నా ఫుల్ గాస్పెల్ చర్చ్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు

బైబిల్ సందేశాలను అందచేసిన బ్రదర్ రమేష్

బుద్వేల్, డిసెంబరు23(ప్రభాత ఉదయం): ఏసుప్రభు అందరికీ ప్రభువు అని, ఆయన ప్రపంచానికి దేవుడని బ్రదర్ రమేష్ అన్నారు. రాజేంద్రనగర్ మన్నా ఫుల్ గాస్పెల్ చర్చిలో చర్చ్ పాస్టర్ రెవరెండ్ చెవాకుల జాన్ మోజెస్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం క్రిస్మస్ ఈవ్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రదర్ రమేష్ బైబిల్ సందేశాలను అందజేశారు. దావీదు పట్టణమైన బెత్లహేము నగరంలో యేసయ్య జన్మించాడన్నారు. ఆయన పుట్టుక గురించి మొదటగా దూతలు గొల్లలకు వర్తమానం అందజేశారని తెలిపారు. క్రైస్తవులందరూ ఆయన మాట వినే వారిగా ఉండాలని తెలిపారు. దేవుని వాక్యము ఎంతో గొప్పదని దాని హృదయంలో భద్రపరుచుకోవాలన్నారు. ప్రజలందరికీ ఆ వాక్యాన్ని తెలియజేసే వారిగా ఉండాలని సూచించారు.

ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు, నాటికలు :

మన్నా చర్చికి చెందిన చిన్నారులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. నాటక ప్రదర్శన సభికులను ఆలోచింప చేసింది.

క్రిస్మస్ విందులో పాల్గొన్న క్రైస్తవులు :

క్రిస్మస్ ఈవ్ అనంతరం మన్నా చర్చ్ కు చెందిన క్రైస్తవులందరూ క్రిస్మస్ విందులో పాల్గొన్నారు.

క్యారెల్స్‌లో ఆడి పాడిన క్రైస్తవులు :

మన్నా చర్చిలో సోమవారం రాత్రి క్రిస్మస్ క్యారెల్స్ ను నిర్వహించారు. విశ్వాసులందరు ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ సిహెచ్ ప్రభావతి తో పాటు చర్చ్ సభ్యులందరూ పాల్గొన్నారు.

కిమ్ కల

చంద్రికలి

సీఎం కప్ కబడ్డీ, ఖో ఖో రాంగా రెడ్డి జిల్లా జట్లకు ఆడిన కాటెదాన్ శాంతినగర్ రవి బ్రిలియంట్ హై స్కూల్ విద్యార్థినీ లు

సీఎం కప్ రంగారెడ్డి జిల్లా క్రీడా పోటీలలో రవి బ్రిలియంట్ హై స్కూల్ విద్యార్థినీల ప్రతిభ

బుద్వేల్, డిసెంబరు23(ప్రభాత ఉదయం): సీఎం కప్ రంగారెడ్డి జిల్లా క్రీడా పోటీలలో కాటేదాన్ శాంతినగర్ లోని రవి బ్రిలియంట్ హై స్కూల్ విద్యార్థినీ లు ప్రతిభ కనబరిచారు. ఈనెల 21న సరూర్ నగర్ లో జరిగిన పాఠశాల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీల్లో కబడ్డీ, కోకో జట్లలో రవి బ్రిలియంట్ హై స్కూల్ కు చెందిన చంద్రికలి, కిమ్ కల లు పాల్గొన్నారు. సీఎం కప్ మండల స్థాయిలో పాల్గొని రంగారెడ్డి జిల్లాలోని 27 మండలాలకు చెందిన క్రీడాకారులతో తలపడి జిల్లా స్థాయికి ఎంపిక కావడంతో పాఠశాల కరస్పాండెంట్ రజనీకాంత్ విద్యార్థినీలు అభినందించారు.

విద్యార్థులకు బహుమతులు అందచేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు ఎం సుగుణ

శ్రీరాంనగర్ ప్రాథమిక పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు

బుద్వేల్, డిసెంబరు23 (ప్రభాత ఉదయం): గణితశాస్త్రంలో అపర మేధావి అయిన శ్రీనివాస రామానుజన్ 137వ జయంతి వేడుకలను సోమవారం శ్రీరాంనగర్ ప్రాథమిక పాఠశాల లో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. క్విజ్ పోటీలలో గెలుపొం దిన వారికి రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.సుగుణ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ గణిత ఉపాధ్యాయులు జే శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్, ఉపాధ్యాయులు లత, అశాజ్యోతి, షేక్ అల్లావలి, ముస్తాఫ, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందిస్తున్న మండల విద్యాధికారి శంకర్ రాథోడ్

సీఎం కప్ కబడ్డీ పోటీలలో తృతీయ బహుమతి గెలుచుకున్న రాజేంద్రనగర్ మండల జట్టు

బుద్వేల్, డిసెంబరు23 (ప్రభాత ఉదయం): సీఎం కప్ రంగారెడ్డి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో రాజేంద్రనగర్ మండలానికి తృతీయ బహుమతి లభించింది. డిసెంబరు 21న సరూర్ నగర్ లో జరిగిన సీఎం కప్ రంగారెడ్డి జిల్లా స్థాయి పోటీలలో 27 మండలాలకు చెందిన విద్యార్థినీల క్రీడాకారుల జట్లు పాల్గొనగా రాజేంద్రనగర్ మండల జట్టు ప్రతిభ కనబరిచి తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. వారిని సోమవారం రాజేంద్రనగర్ మండల విద్యాశాఖ కార్యాలయం లో ఎంఈఓ శంకర్ రాథోడ్ సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్ నాయక్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు సుదర్శన్, వెంకటయ్య, శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్, సీఎం కప్ రాజేంద్రనగర్ జోనల్ ఇంచార్జీ గంగ్యానాయక్ లు అభినందించారు.

సభా అన్సారీ

జాతీయ స్థాయి కబడ్డీ లో పాల్గొన్న సబా అన్సారీ :

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో బాగంగా మహారాష్ట్ర లోని అమరావతి లో జరిగిన కబడ్డీ జాతీయ స్థాయి బాలికల క్రీడా పోటీలలో శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సబా అన్సారీ పాల్గొన్నారు. సీఎం కప్ రంగారెడ్డి జిల్లా స్థాయి, అక్కడి నుంచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన సబా అన్సారీ జాతీయ స్థాయి కబడ్డీలో పాల్గొనడం సంతోషకరమని ఎంఈఓ శంకర్ రాథోడ్ అన్నారు. పాఠశాల స్థాయిలో క్రీడలలో ఆసక్తి కనబరుస్తున్న వారిని ప్రోత్సహించి వారికి అన్ని విదాలుగా సహయ సహకారాలు అందజేస్తామన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన మార్కెట్ యార్డ్ చైర్మన్ కుర్వ నల్ల హనుమంతు

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23(ప్రభాత ఉదయం)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే లో భాగంగా కేటిదొడ్డి మండల కేంద్రంలో ఇళ్లులేని నిరు పేదలు సమర్పించిన దరఖాస్తుల ఆధారంగా సర్వే సిబ్బంది చేస్తున్న ఇంటింటి సర్వేను గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ నల్ల హన్మంతు తనిఖీ చేశారు. యాప్ ద్వారా సర్వే చేపట్టాలని సూచించారు. ఇందిరమ్మ పథకం కింద పూర్తిస్థాయి అర్హత గల నిరుపేద కుటుం బాలకు ఇళ్లను అందజేసే లక్ష్యంతో సర్వే చేయాలని ఆయన తెలిపారు. ఆయన వెంటా కమిటి సభ్యులు ఉరుకుందు, యుగేంధర్ గౌడ్, వీరేష్, కొండన్న, ఎక్స్ ఎంపిసి బీమయ్య, ఉలిగప్ప, తదితరులు, పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.



భూ సంస్కరణలు అమలు చేసి మిగులు భూములు పంచిన ఘనత పీవీ నరసింహారావుదే

రాష్ట్ర ముఖ్యమంత్రిగా, భారత ప్రధానిగా, అనేక మంత్రిత్వ శాఖలు నిర్వహించిన బహుముఖ ప్రజ్ఞాశాలి పి.వి. సేవలు చిరస్మరణీయం

టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కూకట్‌పల్లి,డిసెంబర్ 23 (ప్రభాత ఉదయం) భారత రత్న, ఆర్థిక సంస్కరణల పితామహుడు, రాజనీతిజ్ఞుడు, మాజీ ప్రధాని స్వర్గీయ పి.వి. నర్సింహా రావు 20 వ వర్ధంతి సందర్భంగా నెక్లస్ రోడ్ లోని పి.వి. జ్ఞాన భూమి వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మీడియా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , వ్యవసాయ, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, పి.వి. ప్రభాకర్ రావు, సత్తుపల్లి శాసన సభ్యులు మట్టా రాగమయి, టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ... భారతదేశ తెలుగు ప్రజలు గర్వించదగ్గ నాయకుడు పి.వీ నరసింహారావు, తెలంగాణ పల్లె నుంచి దేశ ప్రధానిగా అంచెలంచెలుగా ఆయన ఎదిగిన తీరు ఆదర్శనీయమని, దేశానికి ఆయన అందించిన సేవలు మరువలేనివని అన్నారు. దక్షిణ భారతావని నుండి ప్రధానమంత్రి పదవి అధిష్టించిన తొలి నేతగా, ఒకే ఒక తెలుగువానిగా పీ.వీ నరసింహారావు సేవలందించడం మనందరికీ గర్వకారణమని, ఆయన రక్షణ, విదేశాంగ, హోంశాఖా మంత్రిగా, ముఖ్యమంత్రిగా, బహు బాషా వేత్తగా, రచయితగా, న్యాయ శాస్త్ర కోవిదులు, అపర చాణక్యుడిగా పేరొందారు. భారత ఆర్థిక సంస్కరణలకు బీజం వేసి, కుంటుతున్న వ్యవస్థను తిరిగి పట్టాలెక్కించిన ఘనత సొంతం చేసుకొని, భారత ఆర్థిక సంస్కరణలకు పితామహుడిగా పేరొందిన మేధావి అని, భూస్వామ్య వ్యవస్థ నిర్మూలనకు నడుం బిగించి, భూ గరిష్ట పరిమితి చట్టాన్ని, భూ సంస్కరణలు అమలు చేసి మిగులు భూములు పంచిన ఘనత పీవీ గారిదేనని, కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగా గురుకుల పాఠశాలలు విద్యారంగానికి ఎనలేని సేవలు అందించి, విద్య వ్యవస్థ పటిష్ట పరిచి ఇంత ఉన్నత స్థాయికి రావడానికి ప్రధాన కారణం ఆయనేనని, పీవీ కీర్తిని పెంచేలా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని, ఆయన ఆలోచన విధానాలు కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడు ఉపయోగపడుతాయని అన్నారు.

విద్యావంతులైన యువతను వ్యవసాయం వైపు ఆకర్శించే విదంగా చూడాలి

వ్యవసాయశాఖ మాజీ మంత్రి డాక్టర్ ఎన్.రఘువీరారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ శాఖ మాజీ మంత్రి డాక్టర్ నీలకంఠాపురం రఘువీరారెడ్డి

మాట్లాడుతున్న వ్యవసాయ విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య

బుద్వేల్, డిసెంబరు23 (ప్రభాత ఉదయం): విద్యావంతులైన యువతను వ్యవసాయం వైపు ఆకర్శించడంపై నేడు మన మందరం దృష్టి పెట్టాలని వ్యవసాయ శాఖ మాజీ మంత్రి డాక్టర్ నీలకంఠాపురం రఘువీరారెడ్డి సూచించారు. లేకపోతే భవిష్యత్ తరాలు ఇబ్బందులు ఎదుర్కొంటాయన్నారు. ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవాలు విజయవంతంగా నిర్వహించిన నేపద్యంలో సోమవారం సాయంత్రం వర్శిటీ ఆడిటోరియంలో వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ఆధ్వర్యంలో ధన్యవాదాలు తెలిపే కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన వ్యవసాయ శాఖ మాజీ మంత్రి డాక్టర్ ఎన్.రఘురవీరారెడ్డి మాట్లాడుతూ, వ్యవసాయం లాభసాటిగా ఉండకపోవడం వల్లనే రైతులు సంక్షోభం ఎదుర్కొంటున్నారన్నారు. ఆ సంక్షోభ నివారణకు వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిష్కారాలు సూచించాలని ఆయన అన్నారు. 50 సంవత్సరాల క్రితం తాను బీఎస్సీ అగ్రికల్చర్ లో చేరుదామనుకుంటే ఇంటర్ మార్కులు తక్కువ రావడం వల్ల చదవలేకపోయానని, కానీ తర్వాత 11 సంవత్సరాలు పశుసంవర్ధకశాఖ, వ్యవసాయశాఖ మంత్రిగా రైతాంగానికి సేవలు అందించే అవకాశం దక్కిందన్నారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు అమెరికా అధ్యక్షుడు జార్జి బుష్ ని వ్యవసాయ విశ్వవిద్యాలయానికి తీసుకువచ్చామన్నారు. రానున్న రోజులలో వ్యవసాయ విశ్వవిదాయలయాన్ని ప్రధమ స్థానంలోకి తీసుకురావాలని ఆయన సూచించారు. వ్యవసాయ విశ్వ విద్యాలయ అంశాలకు సంబందించి తాను కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నివేదిక ఇస్తానని హామీ ఇచ్చారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం అత్యున్నత స్థాయికి ఎదిగినప్పుడు రైతులకు పూర్తి స్థాయిలో ప్రయోజనాలు కలుగుతాయని రఘువీరారెడ్డి అన్నారు. 2004-2014 మద్య వ్యవసాయ విశ్వవిద్యాలయం ఒక వెలుగు వెలిగిందని ఆ తర్వాత వెలుగులు మసకబారి పోయాయని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కల వేణుగోపాల్ అన్నారు. తమ ప్రభుత్వానికి వ్యవసాయం, విద్య అత్యంత ప్రాధాన్యత అంశాలన్నారు. అందరి సహకారంలో వజ్రోత్సవాలు విజయవంతంగా ముగిసాయని వర్శిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అన్నారు. గత చరిత్రను స్మరించుకుంటు భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనకు ఈ వజ్రోత్సవాలు ఉపయోగపడతాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తో పాటు మంత్రులు, మేధావుల సహకారంతో వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని అగ్రగామి విశ్వవిద్యాలయంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానన్నారు. 2025 జనవరి నాటికి వర్శిటీకి పూర్తి స్థాయి యూనివర్శిటీ అధికారులను నియమించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ పరిశోధన సంచాలకులు డాక్టర్ పి.రఘు రామిరెడ్డి, ప్లానింగ్ అండ్ మానిటరింగ్ సెల్ డైరెక్టర్ మల్లారెడ్డిలు పాల్గొన్నారు.

వైస్ చాన్సలర్ ప్రొఫసర్ అల్దాస్ జానయ్య ను అభినందించిన విద్యార్థులు, ఉద్యోగులు, శాస్త్రవేత్తలు :

వైస్ చాన్సలర్‌గా బాధ్యతలు చేపట్టిన 60 రోజులలోనే వ్యవసాయ విశ్వవిద్యాలయం 60 సంవత్సరాల వజ్రోత్సవ వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించిన వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్యను విద్యార్థులు, ఉద్యోగులు, శాస్త్రవేత్తలు, అధ్యాపకులు అభినందించారు. విశ్వవిద్యాలయ ఉన్నతికి తమ పూర్తి సహయ సహకారాలు అందజేస్తామన్నారు. వైస్ చాన్సలర్ ను అభినందించిన వారిలో విద్యార్థులు సహానా, అనిల్ కుమార్, ఉద్యోగులు ప్రవీణ్ కుమార్, ఎం.శ్రీనివాస్ యాదవ్, సునీత, అధ్యాపకులు డాక్టర్ ఎం.గోవర్ధన్, డాక్టర్ బి.విద్యాసాగర్, డాక్టర్ సీహెచ్ వేణుగోపాల్ రెడ్డిలు ఉన్నారు.

అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్

గద్వాల జిల్లా ప్రతినిధి , డిసెంబర్ 23(ప్రభాత ఉదయం) అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షాను మంత్రి పదవి నుండి బర్త్ రఫ్ చేయాలని ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి సరిత అన్నారు సోమవారం గద్వాల లోని హరిత టూరిజం హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంపత్ కుమార్ మాట్లాడుతూ... .. పార్లమెంట్ సాక్షిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలు దేశ ప్రజల మనోభావాలు తీవ్రంగా కలిసి వేశాయని అందుకు అమిత్ షాను మంత్రి పదవి నుండి తక్షణం బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్లో అమిత్ షా మాట్లాడుతూ అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్ అని తలిచే కంటే దేవుళ్ళని తలిస్తే స్వర్గానికి పోతారంటూ వాక్యానించడం అంబేద్కర్ ను అభిమానించే కోట్లాదిమంది దళితులు, గిరిజనులు, బలహీన వర్గాల గాల ప్రజల మనోభావాలను అవమానపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ లేకపోతే హోం మంత్రి అమిత్ షా, ఎక్కడ? కేంద్ర హోంశాఖ మంత్రి పదవిలో ఉన్నావంటే దానికి కారణం అంబేద్కర్ పెట్టిన భిక్ష, అది గుర్తు పెట్టుకోన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్

ఇప్పటికైనా ప్రధానమంత్రి మోడీ మేల్కొని, తక్షణమే అమిత్ షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 24న మంగళవారం జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ మార్కెట్ యార్డు చైర్మన్ దొడ్డప్ప, నాయకులు శంకర్,నల్లారెడ్డి, ఇసాక్,ఇస్మాయిల్, తనగల సీతారామిరెడ్డి, భాస్కర్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందిస్తున్న నాయకులు

పదవ జాతీయ మార్షల్ ఆర్ట్స్‌లో సత్తా చాటిన శంషాబాద్ కరాటే విద్యార్థులు

బహుమతులు అందజేసిన కోణమూల శ్రీనివాస్

కోచ్ భగవాన్ దాస్‌ను అభినందించిన శ్రీనివాస్

శంషాబాద్,డిసెంబర్ 23(ప్రభాత ఉదయం) ఇటీవల జరిగిన తెలంగాణ 10వ జాతీయ మార్షల్ ఆర్ట్స్ విభాగంలో ప్రతిభ చాటిన విద్యార్థులను శంషాబాద్ టిఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు కోనమోల శ్రీనివాస్ అభినందించారు. సోమవారం ఆర్.బి నగర్ ప్లే గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి కొనముల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై కరాటే లో ప్రతిభ చాటిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. విద్యార్థులకు మార్చల్ ఆర్ట్స్ అవసరం ఎంతో ఉంటుందని అన్నారు. ఆత్మరక్షణ కోసం సమాజంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ మార్షల్ ఆర్ట్స్ పై పూర్తి శిక్షణ పొంది ఉండాల్సిన అవసరం ఉన్నదని కోణమాల శ్రీనివాస్ సూచించారు. కరాటే మాస్టర్ భగవాన్ దాస్ నాయక్ తర్ఫీదు ఇచ్చారని అన్నారు. భగవాన్ దాస్ ను శ్రీనివాస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు దేవరంపల్లి బుచ్చిరెడ్డి. జీ వై ప్రభాకర్. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నరేందర్ గౌడ్ సురేష్. పాండురంగారెడ్డి. వెంకట్ రెడ్డి. విజయ్. అమరేందర్ చారి తదితరులు పాల్గొన్నారు.

నూతన సబ్ ఇన్స్పెక్టర్ ఆనంద్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

కొత్తకోట పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై ఆనంద్‌కి కలసి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

కొత్తకోట, డిసెంబర్ 23(ప్రభాత ఉదయం) కొత్తకోట పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన నూతన ఎస్సై ఆనంద్ ని కలసి మండల భారత్ రాష్ట్ర సమితి నాయకులు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సై ఆనంద్ కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో వనపర్తి జిల్లా పరిషత్ మాజీ జడ్పి వైస్ చైర్మన్ వామన్ గౌడ్ , కొత్తకోట మండల మాజీ జడ్పిటీసి పొగాకు విశ్వేశ్వర్ ,మున్సిపల్ కౌన్సిలర్లు,కో అప్షన్ సభ్యులు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు,మండల, పట్టణ బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి నీ దర్శించుకుంటున్న కవితా మధుసూదన్ రెడ్డి

పెద్ద వడ్డేమాన్ గ్రామంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి కవిత రెడ్డి

చిన్న చింతకుంట, డిసెంబర్ 23(ప్రభాత ఉదయం) దేవరకద్ర నియోజకవర్గం వివిధ ప్రాంతాల్లో జరిగిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో నియోజకవర్గ శాసనసభ్యులు గవినోళ్ల మధుసూదన్ రెడ్డి సతీమణి కవితా రెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నచింతకుంట మండలం పెద్ద వడ్డేమాన్ గ్రామంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ , కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని దత్తాత్రేయ దేవాలయం లో నిర్వహించిన అనగాష్టమి కార్యక్రమంలో పాల్గొని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి సతీమణి గవినోళ్ల కవిత మధుసూదన్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు.

కలెక్టర్‌కు తన సమస్యలు వివరిస్తున్న ప్రజలు

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ బి. యం.సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23 (ప్రభాత ఉదయం): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. యం.సంతోష్ అధికారులకు సూచించారు. కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (45) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను పరిష్కరించాలని విన్నవిస్తూ అర్జీలను జిల్లా కలెక్టర్ కు సమర్పించారు. వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు,ఆర్డీఓ ఇంచార్జ్ శ్రీనివాస రావు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలి

డి.ఎస్.పి సత్యనారాయణ పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాలలో విసిబుల్ పోలీసింగ్‌ను మరింత పెంచాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23(ప్రభాత ఉదయం) గ్రామాల లో విజిబుల్ పోలింగ్ ను పెంచీ మరింత నిఘా ఉంచాలని డి.ఎస్.పి సత్యనారాయణ అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. వార్షిక తనీఖీల్లో భాగంగా ఈ రోజు కేటిదొడ్డి పోలీస్ స్టేషన్ను గద్వాల డీఎస్పీ తనీఖీ చేసారు. అందులో భాగంగా డీఎస్పీ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును,రికార్డ్స్ పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను, రోడ్డు ప్రమాదాల నివారణకు ,నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యల పై ఎస్సై శ్రీనివాస్ ను అడిగి తెలుసుకున్నారు. మరియు స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను , స్టేషన్ పరిసరాలను, మెన్ బ్యారక్ ను పరిశీలించి పలు సూచనలు చేశారు. సైబర్ నేరాలకు సంబంధించిన వివరాలు పరిశీలించి ఫ్రిజ్ అయిన అమౌంట్‌ను కోర్టు అనుమతీ ద్వారా బ్యాంకర్లతో మాట్లాడి బాధితులకు అందజేయాలని సూచించారు. స్టేషన్ సిబ్బంది తో డి.ఎస్.పి మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ కు వచ్చే వారితో అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలన్నారు . నేరాల కట్టడి కొసం అధికారులు మరింత శ్రమించడంతో పాటు, నేరం జరిగిన వెంటనే స్టేషన్ అధికారులు వేగంగా స్పందించాలని చట్టాలను అతిక్రమించి చర్యలకు పాల్పడే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్టే షన్ పరిధిలో జరిగే ప్రతి విషయం ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, ముందస్తూ సమాచార సేకరణ అవరమని, బ్లూ క్లోట్స్ సిబ్బంది డయాల్ 100 కాల్స్ కి వెంటనే స్పందించి వారు సంఘటన స్థలంకి త్వరగా చేరుకోవాలని సూచించారు. గ్రామాలలో బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బంది విసబుల్ పోలిసింగ్ ను మరింత పెంచాలని సూచించారు. ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని, గంజాయి,మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని, సరి హద్దు గ్రామాలలో పిడిఎస్ , ఇసుక, ఇతర అక్రమ రవాణ పై నిఘా ఉంచి పట్టకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాస్,సిబ్బంది పాల్గొన్నారు.

స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ లేబర్ కార్డు ఇచ్చిన ప్రతి కార్మికునికి పని కల్పించాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23(ప్రభాత ఉదయం)గద్వాల మండలం పూడూరు శివారు లో ఉన్న గోదాములో స్థానికంగా ఉన్న వారికి పని కల్పించాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ కోరారు. సోమవారం పూడూరు గోదాములను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గతంలో ఉన్న యజమానులు జమ్మిచేడు, పూడూరు, జంగంపల్లి, వీరాపురం, మేల చెర్వు, ఎర్రవల్లి తదితర గ్రామాలలోని గోదాములలో హమాలి పని కల్పించుటకై ఒక్కొక్కరి దగ్గర రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు సుమారు రెండు కోట్లకు పైగా వసూలు చేశారని మరి ప్రస్తుతం ప్రారంభమైన గోదాములలో స్థానికులు అవకాశం కల్పించకుండగా బీహార్ వాళ్లకు కల్పించడం తగదని అన్నారు. ఏడు సంవత్సరాల నుంచి ప్రారంభం కాకుండా గతంలో ఉన్న బడా నాయకులు దీన్ని మాయించుటకు అనేక రకాలుగా కుట్రలు పన్నారని వారు కాకుండా మరో వర్గం రాజకీయంగా,ఆర్థికంగా, ఎదగొద్దని కుట్రతో అనేక ఇబ్బందులు పెట్టినప్పటికీ న్యాయపరమైన అన్ని ఇబ్బందులను పరిష్కారం చేసుకొని ప్రారంభమైందని కావున వెంటనే లేబర్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పని కల్పించాల్సిన బాధ్యత ప్రస్తుత యాజమాన్యంపై ఉందన్నారు. ఉపాధి కల్పించాల్సిన నాయకులే కుట్రతో మళ్ళీ వీరికి ఉపాధి కల్పించకుండగా కుట్రలు పన్నుతున్నారని, దీన్ని అడ్డుకునుటకై కార్మికుల తరపున నడిగడ్డ హక్కుల పోరాట సమితి ముందుండి పోరాడుతుందన్నారు. ఈ గోదాం వల్ల ఒక్క కార్మికులే కాకుండా దాదాపు 200 పైగా లారీలు నడుస్తాయని , చిరు వ్యాపారాలు నడుస్తాయని అన్నారు. రెండువేల కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న ఈ గోదాం పై రాజకీయ కుట్రలకు పాల్పడుతున్నారని అన్నారు. త్వరలో హమాలీ కార్మికులందరినీ సమావేశపరిచి వీరి సమస్యల పరిష్కారానికై కార్యచరణ ప్రకటిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు, నాయకులు ప్రేమ్ రాజ్, రంగస్వామి, బలరాం నాయుడు,లక్ష్మన్న,గోపాల్ భూపతి, జమ్మన్న, అంజి, రమేష్, గొర్ల తిమ్మప్ప, దొడ్డన్న, రాజేష్, సుదర్శన్, సర్వేశ్ తదితరులు పాల్గొన్నారు.

గొల్లపల్లిలో ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ

శంషాబాద్,డిసెంబర్ 23 (ప్రభాత ఉదయం): శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని గొల్లపల్లిలో సోమవారం అయ్యప్ప స్వామి పడిపూజ భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. నవీన్ గురుస్వామి 18వ పడిపూజను గ్రామంలో సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. కీర్తిశేషులు బాబు గురు స్వామి కుమారుడు మహేష్ గురు స్వామి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పడిపూజ నిర్వహించారు. నవీన్ గురుస్వామి ఆధ్వర్యంలో 18 వ పడి పూజను భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగగా నిర్వహించారు. శంషాబాద్ మండలం తో పాటు చుట్టుపక్కల మండలాలకు చెందిన అయ్యప్ప స్వామి మాలధారులు కా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఫిక్స్‌డ్ వేతనాలు ఇచ్చేంత వరకు పోరాటం

ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి.జయలక్ష్మి

గద్వాల టౌన్, డిసెంబర్ 23(ప్రభాత ఉదయం) ఆశా వర్కర్ల కు ఫిక్స్ ఢ్ వేతనాలు ఇచ్చేంత వరకు ఆశా వర్కర్ ల పోరాటం ఆపబోమని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి.జయలక్ష్మి అన్నారు. ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన రాష్ట్ర వ్యాప్త బస్సు జాత సోమవారం గద్వాల కు చేరిన సందర్భంగా పాత బస్టాండ్ లోని వైయస్ఆర్ చౌరస్తా ముందు ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఫిబ్రవరిలో జరిగే బడ్జెట్ సమావేశాలలోనే ఆశా కార్యకర్తలకు ఫిక్స్ డు వేతనం రూ. 18,000 నిర్ణయించి అమలు చేయాలని, పిఎఫ్, ఈయస్ఐ,ఉద్యోగ భద్రత కల్పించి రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్లతో బస్సు జాతాను నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణ గా మార్చడం కోసం క్షేత్రస్థాయిలో విస్తృత సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలను విస్మరిస్తే సహించేది లేదని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆశా వర్కర్లు చేసిన సంఘటిత పోరాటాల ఫలితంగానే రూ.200 నుంచి 9,500 వరకు వేతనాలు పెరిగాయని అన్నారు. తమ యూనియన్ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు చేసామని, పోరాటాల సందర్భంగా ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరిస్తామని ప్రభుత్వం, అధికార యంత్రాంగం హామీ ఇచ్చిందని, కానీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఉద్యోగ భద్రత కల్పించకుండా ఆశ వర్కర్లపై ఆధనపు పని భారాలు మోపుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నదని విమర్శించారు. గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఆశా కార్యకర్తలను కొత్తగా పరీక్షలు వ్రాయలని ఒత్తిడి తీసుకురావడం సమంజసం కాదని విమర్శించారు. ఫిబ్రవరిలో జరిగే బడ్జెట్ సమావేశాలలో ఇచ్చిన హామీల అమలుకు చర్యలు తీసుకోకపోతే దీర్ఘకాలిక ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. అంతకుముందు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నుంచి డప్పులు బోనాలతో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి,పాత బస్టాండ్ లోని బహిరంగ సభకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పద్మమ్మ, సునీత, సిఐటియు జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ, జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఘట్టన్న , ఆశా వర్కర్లు కాంతమ్మ, లక్ష్మి, మాధవి, చెన్నమ్మ ,సరస్వతి,యశోద తదితరులు పాల్గొన్నారు.



క్రిస్మస్ పండుగకు ముస్తాబైన చర్చిలు

కొత్తకోట, డిసెంబర్ 23(ప్రభాత ఉదయం) క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని కొత్తకోట మండల కేంద్రంలో పలు చర్చిలు అందంగా ముస్తాబయ్యాయి. బుధవారం నిర్వహించే ఏసు క్రీస్తు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు క్రైస్తవులు చర్చిలను అందంగా తీర్చిదిద్ది చర్చిల వద్ద భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. క్రిస్మస్ పండుగ లో భాగంగా స్థానిక యం బి. చర్చి, హెబ్రోన్ చర్చి, క్రీస్తు సంఘం, పలు చర్చిలు, పలు వీధులు, ఇండ్లపై స్టార్లు నెలకొల్పారు. క్రైస్తవులు నూతన వస్త్రాలు కొనుగోలు చేస్తూ పలు వ్యాపార దుకాణాలు కిక్కిరిసిపోయాయి.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.